## క్లుప్తంగా

### సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శక పాలన



తూర్పుపాలెంలో వలంటీర్ల సమావేశంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

పెనుగొండ: రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయం, వలంటీర్ల వ్యవస్థల ద్వారా పారదర్శక పాలన అందిస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. మంగళవారం తూర్పుపాలెంలో వలంటీర్లతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని వలంటీర్లకు సూచించారు. సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆచంట ఏఎంసీ వైస్ చైర్మన్ గుబ్బల వీర బ్రహ్మం, పెనుగొండ ఉప సర్పంచ్ ఆకిటెట్టి చంటి, వైఎస్సార్‌సీపీ పార్టీ నాయకులు నేలపూడి లక్ష్మణరావు, బాలం సత్తిరాజు, వెలగల శ్రీనివాస రెడ్డి, ఆదిరెడ్డి సన్యాసి రావు, చేవూరి శ్రీను, సునీల్, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

### యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు తరుణ్ ఎంపిక



విద్యార్థి తరుణ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రాజారాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: నన్నయ్య యూనివర్సిటీ ఆధ్వర్యంలో నరసాపురం వైఎన్ కళాశాలలో నిర్వహించిన క్రికెట్ మెన్స్ టీం సెలెక్షన్స్‌లో పట్టణ ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి పి తరుణ్ ప్రతిభ కనబరిచారు. ఈ నెల 7న చెన్నైలో హిందుస్తాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో నిర్వహించనున్న సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌చార్జ్ ఎం రామకృష్ణ, జి మహేష్ అభినందించారు. మంగళవారం కళాశాల ఆవరణలో తరుణ్‌ను పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యూనివర్సిటీ టీంకు సెలెక్ట్ అయిన తరుణ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజారాజేశ్వరి తెలిపారు.

### ఉత్తమ ఫలితాలు సాధించాలి

నరసాపురం రూరల్: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి గ్రామానికి మంచిపేరు తీసుకు రావాలని సీతారామపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు జేవీఆర్ అన్నారు. మంగళవారం ప్రధానోపాధ్యాయుడు పులఖండం శ్రీనివాస్‌తో కలిసి పాఠశాల ఆవరణలో పదో తరగతి విద్యార్థులకు మోడల్ పరీక్ష పేపర్ల పుస్తకాలను జేవీఆర్ అందజేశారు. ఉపాధ్యాయులు, చెల్లబోయిన దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

### నేడు బాపిరాజు విగ్రహావిష్కరణ

యలమంచిలి: మాజీ ఎంపీపీ దివంగత చిలుకూరి బాపిరాజు విగ్రహావిష్కరణ బుధవారం ఆయన స్వగ్రామం శిరగాలపల్లిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు ఆయన విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని సర్పంచ్ చిలుకూరి సుబ్బారావు చౌదరి మంగళవారం తెలిపారు. బాపిరాజు ఆనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. 1955లో ఆయన మొదటిసారి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీ తరఫున యలమంచిలి ఎంపీపీగా పని చేశారు. శిరగాలపల్లి సర్పంచ్‌గా 18 ఏళ్లు, శిరగాలపల్లి సొసైటీ అధ్యక్షుడిగా 12 ఏళ్లు పని చేశారు. ఆయన నాయకత్వంలో శిరగాలపల్లి సర్వతోముఖాభివృద్ధి సాధించింది. ఆయన సేవలకు గుర్తుగా గ్రామ ప్రజలు శిరగాలపల్లి సెంటర్లో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

### గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలి

పోడూరు: గ్రామీణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయస్థాయికి ఎదగాలని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పిచ్చికల పెద్దిరాజు పిలుపునిచ్చారు. జిన్నూరు జెడ్పీహైస్కూలు ప్రాంగణంలో ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీల్లో భాగంగా మంగళవారం జిన్నూరు-1, పెనుమదం-2 సచివాలయ పరిధిలోని జట్ల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించారు. పోటీలను హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరాజు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బండి సుందరరామయ్య, జిల్లా యూత్ విభాగం కార్యదర్శి దేవ రాజేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా పెద్దిరాజు, పార్టీ నాయకులు మాట్లాడుతూ 'ఆడుదాం..ఆంధ్రా' క్రీడా పోటీలు సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే అతిపెద్ద క్రీడా సంబరాలకు శ్రీకారం చుట్టారన్నారు. గ్రామాల్లో ఉత్సాహవంతులైన క్రీడాకారులు 'ఆడుదాం.. ఆంధ్రా' క్రీడాపోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రీడాపోటీలను జిన్నూరు, పెనుమదం-1, పెనుమదం-2 సచివాలయ కార్యదర్శులు వి.రాంబాబు, కె.సీతారామరాజు, నరేష్, మహిళా పోలీసు విశాలి, డిజిటల్ అసిస్టెంట్ పూజాలత, పీఈటీలు గోవిందు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా

- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు
- జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్య సేవలు ప్రారంభం



నరసాపురం రూరల్: గొందిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. నరసాపురం మండలం గొంది గ్రామంలో మండల పరిషత్ పాఠశాల ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్హులైన వారికి జగనన్న ఆరోగ్యశ్రీ హెల్త్‌కార్డులను పంపిణీ చేశారు. సర్పంచ్ మద్దాల శ్రీకృష్ణాంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ బొక్కా రాధాకృష్ణ, ఎంపీపీ మైలాబత్తుల సోని, వైస్ ఎంపీపీ మైలాబత్తుల సోని, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్‌నాయుడు, దొంగ మురళీకృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, అంగాడి ధర్మారావు, పెదపాటి శ్రీను, రమేష్, వర్ధనపు శేఖర్, పి శాంతరాజు, నాగేశ్వరరావు, వర్ధనపు కృష్ణ, యర్రంశెట్టి నరేష్ పాల్గొన్నారు.

**పేదల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం**

పాలకొల్లు అర్బన్: అనారోగ్య సమస్యలతో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి పరీక్షల పేరుతో వేలాది రూపాయలు ఖర్చు చేస్తూ ఇబ్బందులు పడుతున్న పేద, మధ్య తరగతి ప్రజల కోసం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) చెప్పారు. పాలకొల్లు మండలం ఆగర్రు గ్రామ సచివాలయ ఆవరణలో మంగళవారం నిర్వహించిన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన పాల్గొని రోగులకు అందుతున్న సేవలను ఆరా తీశారు. జగనన్న కంటి వెలుగులో మొదటి విడతలో గుర్తించిన రోగులకు కంటి శస్త్ర చికిత్సలు చేయించడంతో పాటు గుర్తించిన రోగులకు ఉచితంగా కళ్ల జోళ్లు అందజేశామని గుడాల గోపి వివరించారు. ఆరోగ్య సురక్షా శిబిరంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా.పి సత్యసౌజన్య, గైనకాలజిస్ట్ డా. కె సునీత, గుండె వైద్య నిపుణులు డా.కేవైఎస్ వర్మ రోగులను పరీక్షించారు. శిబిరంలో 504 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. 40మందికి కంటి శస్త్ర చికిత్స పరీక్షలు నిర్వహించారు. వీరిలో 23 మందికి కళ్ల జోళ్లు అందించడానికి చర్యలు తీసుకున్నారు. శిబిరంలో బీపీ, సుగర్, ఇతర వ్యాధులకు సంబంధించి రూ.20వేలు విలువైన 92 రకాల మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాలా గంగరత్నం, జెడ్పీటీసీ నడపన గోవిందరాజులు నాయుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైఎస్సార్ సీపీ మండల గౌరవాధ్యక్షుడు ఎం మైఖేల్‌రాజు, మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు, గ్రామ పార్టీ నాయకులు పాసుకుపట్ల వీరాస్వామి, కండిబోయిన శివన్నారాయణ, కొయ్యే ఉదయ భాస్కరరావు, ఆడిదెల సుధాకర్, మేడిది చంద్రపాల్, ఎంపీడీవో సంగాని వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎం ఆనందబాబు పాల్గొన్నారు.

**ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి**

మొగల్తూరు: రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం రామన్నపాలెం పంచాయితీ ఒకటో సచివాలయ పరిధిలో ఎంపీడీవో వి బాల్విరాజు ప్రారంభించి మాట్లాడారు. శిబిరంలో 739 మంది రోగులకు వైద్యులు పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. డాక్టర్ దినేష్, లక్ష్మీ పార్వతి, సర్పంచ్ బందెల ఎలిషా, కార్యదర్శి బొడ్డు కృష్ణ ప్రసాద్, డాక్టర్ జెఎస్ఎస్ గణేష్, ఎం. విజయశాంతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కంటి వైద్య నిపుణులు హాజరయ్యారు.



పాలకొల్లు అర్బన్: ఆగర్రులో రోగులకు మందులు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)



మొగల్తూరు: రామన్నపాలెంలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ లక్ష్మీపార్వతి



పెనుగొండ: జగనన్న ఆరోగ్య సురక్షలో మాట్లాడుతున్న రాష్ట్ర కోఆర్డి నేటర్ విజయలక్ష్మి



పెనుగొండ: జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభిస్తున్న ఎంపీపీ పుతినీడి పెద్ది

### జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటింటికీ వైద్య సేవలు

పెనుగొండ: ఇంటింటికీ వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం తొలిదశ విజయవంతమై ఇతర రాష్ట్రాలకు ఆదర్శవంతంగా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని జగనన్న ఆరోగ్య సురక్ష రాష్ట్ర కోఆర్డినేటర్ జవ్వాది విజయలక్ష్మి అన్నారు. మంగళవారం పెనుగొండలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె పరిశీలించి ఆరావ్యత్యను, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లాలో ఆరు నెలల్లో 502 వైద్య శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. పెనుగొండకు చెందిన మాజీ ఎమ్మెల్యే జవ్వాది లక్ష్మయ్య నాయుడు మనుమరాలు జవ్వాది విజయలక్ష్మిని పలువురు ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో ఎస్ శ్రీనివాస్ దొర, వైద్యాధికారి వినోద్, రైతు ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు ఆకు వెంకటేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

**పేదల వైద్యానికి పెద్దపీట**

పెనుగొండ: పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని ఆచంట సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం రెండవ దశ జగనన్న ఆరోగ్య సురక్షను ఆచంటలో ఆమె ప్రారంభించారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ, నెక్కంటి రామలింగేశ్వరరావు, కుక్కల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. పెనుగొండలో రెండవ దశ జగనన్న ఆరోగ్య సురక్షను ఎంపీపీ పుతినీడి వెంకటేశ్వరావు ప్రారంభించారు. మండల ఉపాధ్యక్షుడు బాలం సత్తిరాజు, పట్టణ అధ్యక్షుడు తిక్కిరెడ్డి పవన్‌కుమార్, యువజన విభాగం కార్యదర్శి జెంట్రి శ్రీను, వెలగల శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజును కలిసిన విన్‌స్టన్‌బాబు



ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కుంచపల్లి విన్‌స్టన్ బాబు

పోడూరు: వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ విభాగం అధ్యక్ష పదవికి రెండవసారి ఎంపికైన సందర్భంగా కుంచలపల్లి విన్‌స్టన్‌బాబు మంగళవారం తూర్పుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు పదవినివ్వడంపై సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుకు, రాష్ట్ర యూత్ అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డికి, పాలకొల్లు ఇన్‌చార్జి గుడాల గోపికి విన్‌స్టన్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ త్వరలో నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలంతా కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజును కలిసినవారిలో యూత్ నాయకులు మరుపట్ల ప్రవీణ్‌కుమార్, జాన్‌బాబు ఉన్నారు.

## ప్రభుత్వ ప్రోత్సాహంతో పేద విద్యార్థులకు ఉన్నత విద్య




ఆలమూరులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జెడ్పీటీసీ కర్రి గౌరి సుభాషిణి

పెనుమంట్ర: ప్రభుత్వ ప్రోత్సాహంతో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి వచ్చిందని రాష్ట్ర విద్యామౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆలమూరులో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జెడ్పీ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేడపురెడ్డి వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాధవరెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. ఈసందర్భంగా పాఠశాలలో 40 మంది విద్యార్థులకు ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరి సుభాషిణి ట్యాబ్‌లను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఈదిఅనిత ప్రవీణ్, ఎంపీటీసీ సభ్యురాలు పలివెల ఆకాలత, విద్యాకమిటీ చైర్మన్ పలివెల ప్రేమకుమార్, మార్టేరు ఉపసర్పంచ్ కర్రి వేణుబాబు, పాఠశాల హెచ్ఎం బి సుబ్బారావు, విద్యా కమిటీ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రముఖ రైస్‌మిల్లర్ హరనాథ్ మృతి



హరనాథ్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి రంగనాథరాజు



(ఇన్‌సెట్‌లో) హరనాథ్

గణపవరం: గణపవరానికి చెందిన ప్రముఖ రైస్‌మిల్లర్, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల హరనాథ్ (85) మంగళవారం మృతి చెందారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన 15వ ఏటనే రైస్ మిల్లింగ్ పరిశ్రమ రంగంలోకి ప్రవేశించి నేటికీ వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఆయన లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా అనేక సామాజిక సేవలు నిర్వహించి, రాష్ట్రీయ ఏక్తా అవార్డు, పలు పురస్కారాలను అందుకున్నారు. జిల్లా, తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్‌లో కీలక బాధ్యతలు నిర్వహించారు. రైస్‌మిల్లర్ పి.హరనాథ్ మృతిపై మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు తీవ్ర సంతాపం తెలిపారు. మంగళవారం ఆయన గణపవరంలో హరనాథ్ మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. పుష్పాల చినబాబు, లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ ఈపూరి సత్యనారాయణ, మండల ఆర్యవైశ్య ప్రముఖులు హరనాథ్ మృతదేహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పుష్పాల వాసుబాబు ఫోన్‌లో హరనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పేదల కళ్లలో ఆనందమే సీఎం జగన్ లక్ష్యం

- ఇచ్చిన మాట ప్రకారం రూ.3వేలు పింఛన్ మంజూరు
- ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు
- నరసాపురంలో వేడుకగా పింఛన్ల పంపిణీ



నరసాపురం: కాటన్‌పార్కులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: పేదల కళ్లలో ఆనందమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, దీనిలో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అవ్వ, తాతలకు, వితంతువులకు, దివ్యాంగులకు ఇచ్చే సామాజిక పింఛన్లను ఈనెల నుంచి రూ.3 వేలకు పెంచి అందిస్తున్నట్టు ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని నరసాపురం పట్టణానికి సంబంధించి మంగళవారం కాటన్‌పార్క్‌లో ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముదునూరి మాట్లాడుతూ ప్రజలు గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత జగన్ పాలనకు తేడా గమనించాలని కోరారు. అర్హులందరికీ పింఛన్ మంజూరు చేసి ఠంచన్‌గా 1వ తేదీన వలంటీర్ ఇంటికి వచ్చి ఇస్తున్నారని అన్నారు. వృద్ధాప్య పింఛన్ వయో పరిమితిని 60 ఏళ్లకు కుదించామని చెప్పారు. టీడీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 39 లక్షల పింఛన్లు ఇచ్చేవారని చెప్పారు. ఇప్పుడు జగన్ రూ.64.50 లక్షలు పింఛన్లను అందిస్తున్నారన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావాలని సూచించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమం వేడుకగా పండుగ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, నరసాపురం సొసైటీ అధ్యక్షుడు షేక్ బలిమస్తాన్, కౌన్సిలర్లు వైకెఎస్, అడిదల శ్యామల, సోమవరాజు దుర్గాభవానీ, కస్తూరి ఇందిరాదేవి, కేసరి గంగరాజు, సిర్రా కాంతమ్మ, బర్రి జయరాజు, పాలూరి బాబ్జీ, వైఎస్సార్ సీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు కాగిత సత్యవాణి, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, వీవర్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మావూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

**అవ్వా తాతలకు ఆసరాగా నిలిచిన సీఎం జగన్**

పాలకొల్లు అర్బన్: అవ్వా తాతలకు ఆసరాగా నిలిచేందుకు పింఛన్ల నగదును దఫదఫాలుగా పెంచి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు అన్నారు. పట్టణంలోని 1, 2 సచివాలయాలకు సంబంధించి లబ్ధిదారులకు పెంచిన పింఛన్ల నగదును గుడాల గోపి లబ్ధిదారులకు అందజేశారు. వయోభారంతో బాధపడుతున్న వృద్ధులను ఆర్థికంగా ఆదుకోవడమే లక్ష్యంగా సీఎం జగన్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. ప్రతి లబ్ధిదారునికి రూ.3వేలు చొప్పున పింఛన్ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ చనుమజి నర్సమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కిలి సూర్యనారాయణ, రాష్ట్ర మహిళా నాయకులు కర్రా దండ్రదేకర్, కర్రా జయసరిత, జిల్లా యువజన నాయకులు పెచ్చెట్టి కృష్ణాజీ, దేవ రాజేష్, వార్డు ఇన్‌చార్జ్‌లు యలకల రంగ, ఇజ్జాద దినబాబు, కేశవ రెడ్డి సత్యనారాయణ, తలుపుల భుజంగరావు, బండి రమేష్, జమ్ము కాశీ విశ్వనాథ్, పట్టణ సచివాలయ కన్వీనర్ మోద్ది గిరిష్, మునిసిపల్ కమిషనర్ బీజీఆర్ శ్రీదత్తు పాల్గొన్నారు.

పెనుగొండ: వృద్ధులకు, వితంతువులకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకొన్నారని పెనుగొండ ఎంపీపీ పుతినీడి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పెనుగొండ దొంగరావిపాలెంలో పెరిగిన పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. ఆచంట మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారామ్, మండల కన్వీనర్ నల్లిమిల్లి బాలిరెడ్డి, పలివెల శ్రీను, సాకా



పెనుగొండ: పింఛన్ పంపిణీ చేస్తున్న ఎంపీపీ పుతినీడి పెద్ది



పెనుమంట్ర: ఆలమూరులో పింఛన్ల మంజూరు పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి



పాలకొల్లు అర్బన్: 1, 2 సచివాలయాల్లో పింఛన్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు బాలం సత్తిరాజు, వేండ్ర లీలా వెంకట రమణ, తిక్కిరెడ్డి పవన్, సుంకర నాగబాబు పాల్గొన్నారు.

**నేడు మేడపాడులో వైఎస్సార్ పింఛన్ కానుక సభ**

యలమంచిలి: నవరత్నాల పథకంలో భాగంగా ప్రభుత్వం రూ.3 వేలకు పెంచిన పింఛన్ పంపిణీ కార్యక్రమం బుధవారం మేడపాడులో ప్రారంభిస్తున్నట్టు ఎంపీడీఓ చవలం త్రిశూలపాణి తెలిపారు. మేడపాడు సినిమా హాలు సమీపంలోని ప్రైవేట్ స్థలంలో వైఎస్సార్ పింఛన్ కానుక సభ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. కొత్తగా 218 పింఛన్లు మంజూరయ్యాయని, 10,432 మందికి పింఛన్ రూ.2750 నుంచి రూ.3 వేలకు పెరిగిందని ఆయన వివరించారు. లబ్ధిదారులకు రూ.3,05,51,000 పంపిణీ చేస్తామని తెలిపారు.

**4 నుంచి లబ్ధిదారులకు పింఛన్ల సొమ్ము పంపిణీ**

పెనుమంట్ర: పెనుమంట్ర మండలంలోని నూతనంగా 207మందికి కొత్త పెన్షన్లు మంజూరైనట్టు ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆలమూరులో పింఛన్ల పంపిణీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం ఉన్న 8,372 మందికి రూ. 20,24,83,000 పెన్షన్ల లబ్ధిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. ఈనెల 4నుంచి కొత్త పెన్షన్‌దారులకు కూడా పెరిగిన పింఛను సొమ్ము అందిస్తామన్నారు. జెడ్పీటీసీ కర్రి గౌరి సుభాషిణి, సర్పంచ్ మేడపురెడ్డి వెంకటరమణ, ఎంపీటీసీ పలివెల ఆకాలత, గ్రామ కమిటీ అధ్యక్షుడు ద్వారపూడి వెంకటనారాయణరెడ్డి పాల్గొన్నారు.

# రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత



జల్లేడితిప్పలో రహదారి నిర్మాణ పనులను ప్రారంభించిన చీఫ్ విప్ ప్రసాదరాజు

మొగల్తూరు: నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్టు చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు తెలిపారు. మంగళవారం మండలంలోని కోమటితిప్ప-కొత్తోట, నీటితిప్ప-జల్లేడితిప్ప, నీటితిప్ప-జగన్నాధపురం, కోమటితిప్ప-దెయ్యాలతిప్ప వరకు రూ.9 కోట్లతో నిర్మించే ఆర్ అండ్ బీ రహదారి పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 250 కిలోమీటర్ల మేర 48 రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో సుమారు 95 కిలోమీటర్ల మేర రోడ్లను రూ.80 కోట్లతో నిర్మించేందుకు శంకుస్థాపనలు చేస్తున్నామని చీఫ్ విప్ ప్రసాదరాజు తెలిపారు. కేవలం నెల రోజుల్లో ఈ నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. మొగల్తూరు మండలంలో ముత్యాలపల్లి నుంచి మోళ్లపర్రు బీచ్ వరకు రూ.28 కోట్లు మోళ్లపర్రు నుంచి మెట్రేవు వరకు రూ.8 కోట్లతో రహదారి నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని రహదారుల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. లక్ష్మణేశ్వరం నుంచి పేరుపాలెం వరకు రూ.20 కోట్లు, నరసాపురం నుంచి శరణాలపాలెం మెరక వయా లక్ష్మణేశ్వరం, సారవ వరకు రూ.7 కోట్లు, బియ్యపుతిప్ప మోళ్లపర్రు వయా వేములదీవి, పేఎంబకల వరకు రూ.4.30 కోట్లు, నరసాపురం పీతానిపాలెం మెరక వయా లక్ష్మణేశ్వరం, వైఎస్ పాలెం, రామన్నపాలెం వరకు రూ. 2.70 కోట్లు, ముత్యాలపల్లి, మోళ్లపర్రు వయా మోడి, పేరుపాలెం వరకు రూ. 28 కోట్లు, కొత్తోట, కోమటితిప్ప, వయా వెంప, కాళీపట్నం వరకు రూ.9 కోట్లు, మెట్రేవు, ఆల్లూరమెరక నుంచి పేరుపాలెం బీచ్ వరకు రూ.8 కోట్లతో రహదారులను అభివృద్ధి చేస్తామన్నారు. కాళీపట్నం పడమర నుంచి జగన్నాధపురం వయా పాతపాడు వరకు రహదారి నిర్మాణంతో పాటు వంతెనల నిర్మాణానికి రూ.12 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. వంతెన నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. మొగల్తూరు గాంధీ బొమ్మల సెంటర్ నుంచి బేతపూడి వరకు వయా వెంప రహదారి నిర్మాణం జరిగిన రూ.12.64 కోట్లతో చేపట్టిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయన్నారు.

**కాళీపట్నం భూ సమస్య పరిష్కరిస్తా**

దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న కాళీపట్నం భూ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సుముఖంగా ఉన్నారని చీఫ్ విప్ ప్రసాదరాజు తెలిపారు. త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సర్పంచ్ పులపర్తి సూర్యనారాయణ, వడలు సత్యనారాయణ, జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ, ఎంపీటీసీలు లింగం ఏసుబాబు, కర్రి ఏసుబాబు, మోటుపల్లి రామభాస్కరరావు, ఎస్ ఆర్‌కె రాజు, మాజీ ఎంపీపీ నల్లిమిల్లి మోహనరావు, పాలా రాంబాబు, తన్నీడి గిరి, అల్లూరి రంగరాజు, పైడి రత్నంరాజు, డీఈ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.